జూ పార్క్‌లో మగ బెంగాల్ టైగర్ మృతి

తిరుపతి క్రీడ, నవంబర్ 25, ప్రభాతవార్త

తిరుపతి ఎస్వి జూ పార్క్‌లో సోమవారం మధు అనే మగ బెంగాల్ టైగర్ వయోభారం మీద పడి మృతి చెందింది. 2018 సంవత్సరంలో బన్నెర గట్ట బయోలాజికల్ పార్క్ బెంగళూరు నుండి 11 సంవత్సరాలు వయస్సు ఉన్నప్పుడు శ్రీ వెంకటే శ్వర జంతు ప్రదర్శన శాలకు తీసుకువచ్చారు. అప్పటి నుండి సుమారు 7 సంవత్సరాలు శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శన శాల సంరక్షణలో ఉన్నది. వృద్ధాప్య కారణంగా గత రెండు సంవత్సరాలు నుండి జంతు ప్రదర్శన కూడా చేయలేదని క్యూరేటర్ అన్నారు. వృద్ధాప్య కారణంతో గత రెండు నెలల నుండి తగిన ఆహారం, నీరు తీసుకోవడం లేదని తెలిపారు. దీంతో సోమవారం ఎస్వీ జంతు ప్రదర్శన శాల తిరుపతిలో మరణించినట్లు తెలిపారు. మృతదేహాన్ని తిరుపతిలోని వెటర్నరీ కళాశాల పాథాలజీ విభాగానికి తీసుకెళ్ళగా విభాగాధిపతి నేతృత్వంలోని వైద్యుల బృందం శవపరీక్ష నిర్వహించి టైగర్ మరణానికి కారణం వృద్ధాప్యం అని నిర్ధారించారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

రెండు ఆర్టీసి బస్సులు ఢీ

23 మందికి గాయాలు, ఎంఎల్ఏ నాని పరామర్శ

చంద్రగిరి, నవంబర్ 25 ప్రభాతవార్త:

భాకరాపేట ఘాట్ రోడ్డులో సోమవారం రెండు ఆర్టీసి బస్సులు ఢీకొన్న ప్రమాదంలో 23 ప్రయాణికులు గాయపడ్డారు. ప్రమాద సమాచారాన్ని అందుకున్న సిఐ సుబ్బరామిరెడ్డి తన సిబ్బందితో హుటాహుటిన సంఘటనా స్థలికి చేరుకుని క్షతగా త్రులను 108 ద్వారా నారావారిపల్లి సిహెచ్‌సి ఆసుపత్రికి తరలించారు. సమాచారాన్ని అందుకున్న ఎంఎల్ఏ పులివర్తి నాని నారావారిపల్లి సిహెచ్‌సికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శిం చారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు. ఈ క్రమంలో రుయా వైద్యులను మొబైల్ ద్వారా సంప్రదించి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇల్లు సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రం

- వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

చిత్తూరు, నవంబర్ 25 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ప్రతి ఇల్లు, ప్రతి కార్యాలయం సౌరశక్తిని ఒడిసిపట్టి విద్యుత్ ఉత్పత్తి - వినియోగంలో స్వావలంబన సాధించే దిశగా అడుగులు వేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. సౌరవిద్యుత్‌పై రాష్ట్ర రాజధాని అమరావతి నుండి సిఎం నారా చంద్రబాబునాయుడు సోమవారం సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ నుండి కలెక్టర్ సుమిత్‌కుమార్ వర్చువల్ విధానంలో హాజరయ్యారు. ఈ సమావేశంలో సిఎం మాట్లాడుతూ రాష్ట్రం సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కావాలని, సౌర విద్యుత్‌ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడానికి అవసరమైన ప్రణాళికలు సత్వరం అమలులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి వున్న ప్రత్యేక వాతావరణ పరిస్థితుల కారణంగా సోలాల్ విద్యుత్ ఉత్పత్తిలో తిరుగులేని ఫలితాలు సాధించవచ్చునన్నారు. సోలార్ విద్యుత్‌తో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించి సోలరైజేషన్ కార్యక్రమంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. తమ ఇళ్ళపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా వినియోగదారుడు తమకు అవసరమైన విద్యుత్‌ను ఉచితంగా పొందడమే కాకుండా తాను వినియోగించుకుని మిగిలిన విద్యుత్‌తో అదనపు ఆదాయం ఆర్జించవచ్చునన్నారు. కేంద్ర పథకాలైన సూర్యఘర్, కుసుమ్ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయాలన్నారు.

కుప్పం నియోజకవర్గంలో వంద శాతం సౌర విద్యుత్ లక్ష్యం

కుప్పం నియోజకవర్గ పరిధిలో 50,314 ఇళ్ళు సౌర విద్యుత్ అమర్చడానికి అనుకూలంగా వుండగా 50,312 ఇళ్ళ యాజమానులు సౌర విద్యుత్ పరకరాలు ఇళ్ళపై అమర్చడానికి అంగీకారం తెలిపారు. కుప్పం నియోజకవర్గంలో 2.66 కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ఉత్పత్తికి అవకాశం లభించనుంది. పిఎంఎస్టీఎంబీవై కింద చేపట్టిన కుప్పం రెస్కో ప్రాజెక్టు మొత్తం రూ.286 కోట్ల వ్యయం అవుతుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం నుండి రూ.172 కోట్లు సబ్సిడీ రూపంలో లభిస్తుంది. మిగిలిన రూ.114 కోట్లను లబ్దిదారులు రుణంగా పొందే అవకాశం వుందని అధికారులు వివరించారు.

కార్తీకదీపాల వెలుగులో....!

చారిత్రక పుష్కరిణి..!!

కార్తీక దీపాల వెలుగులో పుంగనూరు పుష్కరిణి జిలుగులు

పుంగనూరు, నవంబరు 25 ప్రభాతవార్త :

లక్షదీపాల కార్తీకమాస వెలుగు జిలుగులతో చారిత్రక పుంగనూరు పుష్కరిణి హోయలు పోయింది. బాణ,చోళ,వైదంబ పాలకుల కాలంలో ఎంతో ఖ్యాతి చెందిన పులినాడు అని పిలువబడే పుంగనూరులో ఏకిలదొరలైన ఇమ్మడి,ముమ్మడి వంశ జమీందారుల కాలంలో రాణీ జగదీశ్వరీదేవి కోసం అద్భుతంగా నిర్మించబడిన ఈకోనేరు శివకేశవాలయాల మధ్యన అపురూపమైన నిర్మాణంతో అలరారుతోంది. ఈపుష్కరిణిలో కార్తీకమాసంలో జమీందారుల కాలంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమాలు నిర్వహించే వారు వారి పాలన అనంతరం రెండు దశాబ్దాలుగా ఏటా కార్తీకమాసంలో పట్టణ ప్రజలందరూ వచ్చి ఇక్కడ శివకేశవుల ప్రీతి కోసం దీపాలు వెలిగించి తమ జీవితాలలో వెలుగులు నింపాలని కోరుకోవడం పరిపాటి. కార్తీకమాసం చివరి సోమవారం రాత్రి హిందూ సంఘుల అధ్వర్యంలో పుష్కరిణిలో నిర్వహించిన కార్తీక దీపోత్సవం కన్నుల పండుగగా సాగింది. వేలాది మహిళలు ప్రమిదలతో తరలివచ్చి కార్తీక దీపాలు వెలిగించడంతో కార్తీక సోమవారం రాత్రి పుష్కరిణి వెలుగుజిలుగులతో ఆధ్యాత్మిక దీపరూపమై వెలుగులుచిమ్మింది. ఇంతటి వైభవానికి కారణమైన హిందూజాగరణ సమితి,మున్సిపల్ సిబ్బందికి ప్రజలు అభినందనలు తెలిపారు.

"కల్తీ"నెయ్యి పాపంలో కేసులు తప్పవా!?

-ఆ రెండు డైరీల్లో తనిఖీలతో సిబిఐ సిట్ కీలకసమాచారం

తిరుపతి,నవంబర్ 25ప్రభాతవార్త:

శ్రీవారి లడ్డూల తయారీకి కల్తీనెయ్యి వినియోగించారనే పాపంలో సరఫరా చేసిన కాంట్రాక్టర్లు, కొందరు బాడ్యులైన టిటిడి అధికారులపై కేసులు నమోదు చేసే దిశగా సిబిఐ సిట్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే రెండు రోజులుగా ఈ బృందం అధికారులు రంగంలోకి దిగితమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఏఆర్ డైరీని, పాలు సేకరణ,చిల్లింగ్ ప్లాంట్‌లు, నెయ్యితయారీ, టిటిడికి ఎవరి ద్వారా నెయ్యిసరఫరా టెండర్లు దక్కించుకున్నారు, ఈ డైరీకి అర్హతలు ఉన్నాయా అనే కోణంలో అవసరమైన రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఇంకా నాయుడుపేటసమీపంలోని వైష్ణవి డైరీలో కూడా ఇదే తరహాలో విచారణ సాగించి కొన్ని కీలకమైన పైళ్ళను, పాలు, నెయ్యితయారీ నమూనాలను సేకరించారు. తిరుమలలోని గోడౌన్‌లను, నెయ్యి నమూనాల పరిశీలనకు సంబంధించి ఆధారాలు ,వివరాలు రాబట్టుకున్నారు.వీటన్నిటినీ దగ్గర ఉంచుకుని సోమవారం పూర్తిగా తిరుపతి అలిపిరి భూదేవికాంప్లెక్స్‌లోని సిట్ కార్యాలయంలో పరిశీలన చేశారు. టిటిడిలో కీలకంగా ఉన్న ప్రొక్యూర్‌మెంట్ జిఎం మురళీకృష్ణను, పోటు అధికారులను పిలిపించుకుని అవసరమైన మేరకు సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. గత రెండేళ్ళుగా ఏం జరిగిందనే కోణంలో విచారణ చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటుంది. తిరుమలలో ల్యాబ్‌ను కూడా సిబిఐ సిట్ అధికారులు పరిశీలించి నెయ్యిని ఎలా నాణ్యత గుర్తిస్తారు, లోపాలు అప్పుడు ఏందుకు గుర్తించలేదని సమాచారం రాబట్టారు.

మహిళలు, చిన్నారులపై ఆఘాయిత్యాలపై

ఉక్కుపాదం మోపాలి

ఎమ్మెల్యే పులివర్తి, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

తిరుపతిరూరల్,నవంబర్25 ప్రభాతవార్త:

హిందూ సాంప్రదాయం ప్రకారం ప్రతి ఒక్కరూ స్త్రీలను గౌరవించాలని ఎమ్మెల్యే పులివర్తి నాని, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. మహిళలు, చిన్న పిల్లలు జరుగుతున్న అఘాయిత్యాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. లింగ ఆధారిత హింసకు వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా ఈనెల 25 నుంచి డిసెంబర్ 23వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం తిరుపతిరూరల్ ఎంపిడిఓ కార్యాలయం వద్ద ర్యాలీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాని, కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నెలరోజుల పాటు లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చిన్నపిల్లలు మీద జరుగుతున్న అఘాయిత్యాలు, మహిళలుపై జరుగుతున్న గృహ హింస, వరకట్నం కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. నివారణ దిశగా మహిళల హక్కులు, రక్షణ కోసం రాజ్యాంగంలో అనేక చట్టాలు ఉన్నాయన్నారు. మహిళలు ధైర్యంగా మీకు జరిగిన అన్యాయాన్ని చేప్తే మీకు అండగా జిల్లా యంత్రాంగం, ఎమ్మెల్యే తోడు మీకు ఉంటుందని తెలిపారు. అందరు కలిసికట్టుగా లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచార దిశగా ముందుకు అడుగు వేద్దాం అన్నారు. అనంతరం లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచార కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ స్త్రీ లేకపోతే మనిషికి పుట్టుకలేదని, హిందూ సాంప్రదాయం ప్రకారం ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ, ఐసిడిఎస్ పిడిలు శోభన్‌బాబు, జయలక్ష్మీ, ఎపిడి ప్రభావతి, ఎపిఎం నాగేశ్వర్‌రావు, స్వయం సహాయ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

చుడా పరిధిలోని

అన్ని ప్రాంతాల అభివృద్ధికి కంకణం

- చుడా ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన కఠారి హేమలత

చిత్తూరు, నవంబర్ 25 ప్రభాతవార్త:

చిత్తూరు అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ(చుడా) పరిధిలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కంకణం కట్టుకుని విధులు నిర్వహిస్తానని చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత అన్నారు. చిత్తూరు పాత కలెక్టరేట్‌లోని చుడా కార్యాలయంలో సోమవారం చిత్తూరు అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ(చుడా) ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించారు. జాయింట్ కలెక్టర్, చుడా ఇన్‌ఛార్జీ వైస్ ఛైర్మన్ జి.విద్యాధరి చుడా ఛైర్మన్ కఠారి హేమలతతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, జిల్లా తెలుగుదేశం నాయకులు చంద్రప్రకాష్ తదితరులు హాజరయ్యారు. చుడా ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన కఠారి హేమలత కాణిపాకం ఆలయ పరిసరాలు సుందరీకరణ చేయడానికి 10 లక్షల రూపాయల విలువైన పనులకు సంబంధించిన ఫైలుపై మొదటి సంతకం చేశారు. చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత పదవి ప్రమాణ స్వీకారంకు ముందు

కాణిపాకంలో వైభవంగా కార్తీక దీపారాధన

కాణిపాకం, నవంబర్ 25 ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో కార్తీకమాసం చివరి సోమవారం కార్తీక దీపారాధన అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్తీకమాసం శివునికి అత్యంత ప్రీతిపాత్రమైన మాసం. కార్తీకమాసంలో ప్రతి సోమవారం శివాలయాలలో దీపాలను వెలిగించి మహిళలు మొక్కులు తీర్చుకుంటుంటారు. ఈమేరకు కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమణికంఠేశ్వరాలయ ప్రాంగణంలోని ఉసిరి చెట్టుకింద మహిళలు సోమవారం రోజున ఉదయం నుండి రాత్రి వరకు పెద్దఎత్తున దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాణిపాకం పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు పెద్దఎత్తున దీపారాధన కోసం తరలిరావడంతో మణికంఠేశ్వరాలయం మహిళా భక్తుల రద్దీ నెలకొంది. ఇదిలా వుండగా ఆలయంలో ఉదయం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి : ఎమ్మెల్యే విజయశ్రీ

సూళ్లూరుపేట, నవంబర్ 25 ప్రభాతవార్త

సూళ్లూరుపేట పట్టణంలో మౌలిక వసతులు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై వచ్చిన వినతిపత్రాలను స్వీకరించి సంబంధిత అధికారులకు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూళ్లూరుపేటలో డ్రైనేజి, రోడ్డు, మంచినీటి వసతి, పారిశుధ్యంపై అనేక వినతిపత్రాలు అందాయన్నారు. వీటన్నింటిని పరిష్కరించేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.చిన్నయ్య, టిడిపి నేతలు ఆకుతోట రమేష్, పి.మాధవనాయుడు, వాకిచర్ల రమేష్, ఎజి కిషోర్, పామూరు మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌గా మారిన డిప్యూటీ మేయర్ !

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 25, ప్రభాతవార్త

తిరుపతి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ మున్సిపల్ కమిషనర్ కుర్చీలో కూర్చొని దర్శనం ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ మౌర్య సెలవులో ఉన్న సమయంలో డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ కమిషనర్ కుర్చీలో కూర్చొని హల్చల్ చేశారు. తనే కమిషనర్‌గా భావించి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది.గత వైసిపి ప్రభుత్వం లో తను చెప్పిందే శాసనం అనే రీతిలో అధికారులను భయభ్రాంతులకు గురి చేసేవారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటికీ మున్సిపల్ కమిషనర్ స్థానంలో కూర్చొని డిప్యూటీ మేయర్ అధికారులతో పలు అంశాలపై హుకుం జారీ చేయడం జరిగింది. దీన్ని గమనించిన ఉన్నత స్థాయి అధికారులు సైతం అయోమయ పరిస్థితికి వెళ్లారు.

జనవరి 10నుండి పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు

-జనవరి 10న వైకుంఠ ఏకాదశి,11న ద్వాదశి

తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:

ధనుర్మాసంలో పవిత్రమైన వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల్లో మోక్షమార్గం వైకుంఠద్వార దర్శనం తిరుమల శ్రీవారి ఆలయంలో 2025 జనవరిలోనూ పదిరోజులు పాటు తెరచివుంచాలని టిటిడి అధికారులు నిర్ణయించారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు, భక్తులకు దర్శనాలు, సౌకర్యాలపై, ఆలయంలో చేపట్టాల్సిన అలంకరణలపై టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సోమవారం సాయంత్రం అన్నమయ్యభవనంలో టిటిడి సివిఎస్ఓ శ్రీధర్, సిఐ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, రిసెప్షన్ డిప్యూటీ ఈఓభాస్కర్,రవాణా జిఎం శేఫారెడ్డి, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి ఇతర అధికారులతో కలసి చౌదరి సమీక్షించారు. రానున్న జనవరి 10వతేదీ నుండి 19వతేదీ వరకు పదిరోజులపాటు ఆలయంలో వైకుంఠద్వారాలు తెరచివుంచి భక్తులకు అనుమతిఇవ్వనున్నారు.

అంచనాలకు మించి అభిషేకాలు

కడలి తరంగాల్లా జనం



శ్రీకాళహస్తి,నవంబర్ 25 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయం కార్తీక మాసం చివరి సోమవారంగా బావిస్తున్నందువల్ల భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఒక్క సోమవారమే సుమారు 50వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉంటారని అంచనా. ఓ వైపు పొరుగు రాష్ట్రాల ప్రజలు మరో వైపు రాష్ట్ర నలుమూలల నుంచి మరో వైపు చుట్టు పక్కల గ్రామాల నుంచి తరలి వచ్చిన జనంతో ఆలయం కిట కిట లాడింది. ఇక శివయ్య అభిషేక ప్రియుడంటారు. సోమవారం అంచనాలకు మించి అభిషేకాలతో పాటు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాల టిక్కెట్లు జారి చేసారు.క్యూలైన్ల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రస్తుతం ఆలయంలో లక్ష బిల్వార్చన, లక్ష కుంకుమార్చన జరుగుతున్న తరుణంలో మూడవ కాలాభిషేకం దేవస్థానమే నిర్వహిస్తుంది. ఉదయం నుంచి 287 అభిషేక టిక్కెట్లు జారి చేసారు. గతంలో ఒక కాలం అభిషేకానికి కేవలం పది మందికి మాత్రమే టిక్కెట్లు జారి చేసే వారు. అభిషేకం అర్థగంట సేపు మాత్రమే నిర్వహిస్తారు. ఒక కాలానికి 287 టిక్కెట్లు అంటే ఒక టిక్కెట్‌పై ఇద్దరు అంటే సుమారు 600 మంది దర్శనం చేసుకోవటం సాధ్యమా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది.ఇక సాయంత్రం అరుదుగా నిర్వహించే మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకానికి 97 టిక్కెట్లు జారి చేసారు.దర్శనం రెప్పపాటు కూడా లేదు. మధ్యలో దళారులు అడ్డదారుల్లో ప్రవేశంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.ప్రత్యేక దర్శన టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారి సంఖ్య సుమారు పదివేలు. ఈ టిక్కెట్లు ప్రవేశ పెట్టినప్పటి నుంచి ఇంత పెద్దమొత్తంలో భక్తులు పాల్గొనటం ఇదే మొదటి సారి.ఇక రాహుకేతుదోష నివారణ పూజలు 4169 జరిగినట్లు సమాచారం.దాంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.అయితే ఇఓ బాపిరెడ్డి ముందు జాగ్రత్త చర్యలుగా ఏర్పాట్లు చేసారు.డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఎఇఓలు లోకేష్‌రెడ్డి, హేమామాలిని, ఎస్ఓ నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్స్ హరియాదవ్, సుదర్శనంలు పర్యవేక్షించారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

కలసికట్టుగా మండల సర్వతోముఖాభివృద్ధి

-ఎమ్మెల్యే మురళీమోహన్

తవణంపల్లె, ఆగస్టు 17 ప్రభాతవార్త:

మండల సర్వతోముఖాభివృద్ధికి అందరూ కలసికట్టుగా ముందుకు రావాలని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ ప్రతాప్ రాయల్ సుందర్‌రెడ్డి అధ్యక్షత మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి మండల అభివృద్ధికి కట్టుబడి వున్నట్లు తెలిపారు. ఈమేరకు ప్రస్తుతం మండలంలో సీసీ రోడ్లు నిర్మాణానికి 12 కోట్లు రూపాయలు ప్రభుత్వం నుండి విడుదల చేయించినట్లు తెలిపారు.అలాగే మండలంలో ఐటి టవర్ తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. అలాగే మండలంలో సమస్యల పరిష్కారానికి ప్రతి మూడు నెలలకు ఒక సారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులు మొక్కుబడిగా కాకుండా పూర్తి సమాచారంతో రావాలని ఆయన తెలిపారు. అలాగే గత సమావేశాల్లో ప్రస్తావించిన సమస్యలను పరిష్కరిండానికి అయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో జడ్పీటీసీ భారతి, మండల వైస్ ఎంపీపీ శోభ, ఇన్‌చార్జి ఎంపీడీఓ రెడ్డిబాబు, ఇన్‌చార్జి తహశీల్దార్ సుధాకర్, వైద్యాధికారి ప్రియాంక, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప ంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

టిటిపి నేత కాంతారావు మృతి

పూతలపట్టు, నవంబర్ 25 ప్రభాతవార్త:
పూతలపట్టు మండల తెలుగుదేశం నాయకులు, మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ కాంతారావు(58) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కాంతారావు ఇది వరకు డిసిసిబి డైరెక్టర్‌గా విధులు నిర్వర్తించారు. కాంతారావు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు.

హోదాలు విడిచి.. సామాన్యులుగా మారి !!

కుప్పం, నవంబర్ 25 ప్రభాతవార్త
వారిద్దరిలో ఒకరు కేబినెట్ ర్యా ంక్ కలిగిన వారు..మరొకరు సహాయంత్రి హోదా కలిగిన వారు.. ఒకరు ఎపిఎస్‌ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం.. మరొకరు శాసనమండలి విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్. వీరిద్దరూ సోమవారం తమ హోదాలు విడిచి సామాన్యులుగా మారారు. కుప్పం పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను వారు సందర్శించారు. ఈసందర్భంగా వారిద్దరూ సామాన్యులుగా మారి అన్న క్యాంటీన్‌నే మధ్యాహ్న భోజనం తిన్నారు. అక్కడ పేద ప్రజలకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించి భోజనం చేస్తున్న వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. సిఎం చంద్రబాబునాయుడు చొరవతో ఐదు రూపాయలకే తమకు కడుపునిండా భోజనం పెడుతున్నట్లు పేద ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్‌దాము, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే గురజాల

చిత్తూరు, నవంబర్ 25 ప్రభాతవార్త:

వైద్య సహాయం కోసం ఆర్థించిన ఇద్దరికి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు సిఎం సహాయ నిధి కింద నిధులు మంజూరు చేసి సహాయం అందజేశారు. చిత్తూరు ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు చిత్తూరు రూరల్ మండలం ముట్టూకురు గ్రామంకు చెందిన మేషక్ కిడ్నీ సంబంధిత వ్యాధిలో బాధ పడుతుండటంతో సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. ఈ మేరకు సిఎం సహాయనిధి కింద అతనికి కిడ్నీ చికిత్స కోసం 52,995 రూపాయలు, గువ్వకల్లు గ్రామంకు చెందిన కందస్వామి కుమారుడి చికిత్స కోసం రూ.26,218 చెక్కులను ఎమ్మెల్యే వారికి అందజేశారు. నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పల్లెంటి సునీల్‌కుమార్, జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు చంద్రప్రకాష్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, చిత్తూరు రూరల్ మండల అధ్యక్షులు శశికర్‌బాబు పాల్గొన్నారు.

రబి పంటల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

సోమల, నవంబర్ 25, ప్రభాతవార్త
ఉచిత పంటల భీమా పథకం కాల పరిమితి ముగిసిందని వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం రబి పంటల సీజన్ గాను ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తోంది. చిత్తూరు జిల్లాలో వరి, వేరుశనగ పంటలకు మాత్రమే వర్తిస్తుంది. జిల్లాలో టాటా ఇన్సూరెన్స్ కంపెనీ ఈ సౌకర్యం కల్పిస్తోంది. వరి గ్రామాన్ని యూనిట్ గా తీసుకుంటారు. 42,000 ఇన్సూరెన్స్ గాను రైతు 84 రూపాయలు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. రైతులు డిసెంబర్ 15లోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

అక్రమంగా గ్రానైట్ తరలిస్తున్న లారీ సీజ్

కుప్పం, నవంబర్ 25 ప్రభాతవార్త
ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తమిళనాడుకు గ్రానైట్‌ను తరలిస్తున్న ఓ లారీని సీజ్ చేసినట్లు భూగర్భగనుల శాఖ ఎడి బాలసుబ్రమణ్యం తెలిపారు. శాంతిపురం మండలం ముద్దనపల్లి ప్రాంతం నుంచి ఆదివారం రాత్రి అక్రమంగా గ్రానైట్‌ను తరలిస్తున్నారనే సమాచారం రావడంతో తాము దాడులు చేసి పట్టుకున్నట్లు తెలిపారు.

పలమనేరులో టౌన్‌హాల్ ఏర్పాటుపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

పలమనేరు,నవంబర్ 25,ప్రభాతవార్త:
పలమనేరు పట్టణంలో టౌన్ హాల్ ఏర్పాటుపై పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి సోమవారం మున్సిపల్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి,ఏఈ స్నేహలత,సిబ్బందితో ఆయన సమీక్షించి పట్టణంలో రూ.1.80 కోట్లతో నిర్మించదలచిన టౌన్ హాల్‌కు సంబందించి ప్లాన్‌ను ఆయన పరిశీలించారు.అందులో కొన్నిపాటి మార్పులు చేపట్టాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,టిడిపి నాయకులు ఆర్‌వి బాలాజీ,ఖాజా,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధుని సేవలో మాజీ ఎంపీ కనుమూరి

కాణిపాకం,నవంబర్ 25 ప్రభాతవార్త:
టీటీడీ మాజీ ఛైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యుడు కనుమూరి బాపిరాజు సోమవారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆయనకు వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. ఆయన వెంట టెంపుల్ ఇన్స్‌పెక్టర్ చిట్టిబాబు, కాణిపాకం ఎస్సై ధరణీదర తదితరులు పాల్గొన్నారు.

గణనాధుని దర్శించుకున్న చుడా ఛైర్మన్

కాణిపాకం,నవంబర్ 25 ప్రభాతవార్త:
చిత్తూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(చుడా) ఛైర్మన్ కఠారి హేమలత సోమవారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆమెకు ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆమె స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆమెకు వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. ఆమె వెంట టెంపుల్ ఇన్స్‌పెక్టర్ చిట్టిబాబు, కాణిపాకం ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ సమస్యలకు సత్వర పరిష్కారం

- మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్

చిత్తూరు, నవంబర్ 25 ప్రభాతవార్త: చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన సమస్యలను సత్వరం పరిశీలించి పరిష్కరించాలని మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం కమీషనర్ నరసింహప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుండి సమస్యలపై రెండు అర్జీలు అందాయి. ఈ సమస్యలను సత్వరం పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను కమీషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, ఇతర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహంను తొలగించిన వారిపై చర్యలు

- కలెక్టరేట్ ఎదుట డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ధర్నా

చిత్తూరు, నవంబర్ 25 ప్రభాతవార్త: బైరెడ్డిపల్లి మండలం దాసర్లపల్లి దళితవాడలో దళితులు ప్రతిష్టించిన రాజ్యంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జిల్లా దళిత హక్కుల పోరాట సమితి నాయకులు నాగరాజన్ మాట్లాడుతూ దాసర్లపల్లి దళితవాడలో నవంబర్ 3వ తేదీ ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేని ప్రదేశంలో దళిత సంఘాలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంను ఏర్పాటు చేశారన్నారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి లొంగిన కొంతమంది అధికారులు అక్కడి నుండి అంబేద్కర్ విగ్రహంను తొలగించారన్నారు. తరతరాలుగా దళితులు అనుభవిస్తున్న భూముల్లో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వాటర్ ట్యాంకు నిర్మాణాలు జరిగాయని అలాంటి ప్రదేశంలో దళితులకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకునే హక్కు లేదా! అని ప్రశ్నించారు. సత్వరం కలెక్టర్ జోక్యం చేసుకుని పలమనేరు అర్డీఓను గ్రామానికి వెళ్ళి అక్కడి పరిస్థితులను పరిశీలించి సత్వరం అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు

రామకుప్పం, నవంబర్ 25 ప్రభాతవార్త
కార్తీకమాసంలో చివరి సోమవారం కావడంతో భక్తులు విశేషంగా పౌర్ణమి పూజలను నిర్వహించారు. స్థానిక శ్రీ కాశీ విశ్వేశ్వరాలయం, శ్రీ సుబ్రమణ్యస్వామి ఆలయం, నక్షత్రవనంలో భక్తులు దీపాలు వెలిగించి శివనామస్మరణ చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

కుప్పంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి - మున్సిపల్ కమీషనర్

కుప్పం, నవంబర్ 25 ప్రభాతవార్త
కుప్పం మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం కుప్పం మున్సిపల్ పరిధిలో 25వార్డుల్లో దోమల నివారణకు సంబంధించి పారిశుద్ధ్య కార్మికులచే స్పెషల్ డ్రైవ్‌ను కమీషనర్ నిర్వహించారు. ఉదయం 5గంటలనుంచే పది స్ప్రే యంత్రాలతోమలాధియాన్, అబ్బేట్ ద్రావణాలు కలిపి కార్మికులు వార్డుల పరిధిలో మందును పిచికారీ చేయించారు. కమీషనర్ స్వయంగా పనులు పరిశీలించారు. ప్రజలు కూడా ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారాలు పడేయరాదని సూచించారు. మున్సిపల్ చెత్త వాహనాల్లోనే ప్రజలు తడిపొడి చెత్తను వేయాలన్నారు. పట్టణంలో ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఉదయం, రాత్రి పూట కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్‌దాము పాల్గొన్నారు.

పిఎం విశ్వకర్మ యోజన సద్వినియోగం

- శిక్షణ పూర్తి చేసిన వృత్తి కార్మికులకు పూచీకత్తు లేకుండా బ్యాంకు రుణాలు - కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, నవంబర్ 25 ప్రభాతవార్త: ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ముందడుగు వేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ పిఎం విశ్వకర్మ యోజన పథకం కింద కుప్పంలో శిక్షణ పూర్తి చేసుకున్న చేతి వృత్తుల వారికి సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఎలాంటి పూచీకత్తు లేకుండా బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తాయన్నారు. పిఎం విశ్వకర్మ యోజన పథకం కింద శిల్ప కళాకారులు, ధోబీ, మేస్త్రీ వంటి చేతి వృత్తుల వారికి నైపుణ్యాభివృద్ధి పెంచే శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా ముందుగా 15 వేల రూపాయల విలువైన పనిముట్లను లబ్దిదారులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం చేతి వృత్తుల వారికి తమ ఆర్థిక స్థితిని మెరుగపరచడానికి సహాయపడుతుందన్నారు. ఎల్డీఎం హరీష్ మాట్లాడుతూ పిఎం విశ్వకర్మ యోజన పథకం కింద శిక్షణ పూర్తి చేసుకున్న వారికి బ్యాంకు రుణాల మంజూరులో ఎదైనా సమస్య వుంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గుణశేఖర్, పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాసయాదవ్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ ఫిర్యాదుల పరిష్కార వేదికకు 31 సమస్యలు

చిత్తూరు, నవంబర్ 25 ప్రభాతవార్త:
ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎస్పీ మణికంఠ చందోలు ప్రతి సోమవారం జిల్లా పాత పోలీసు కార్యాలయంలో నిర్వహించే పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ వారం 31 సమస్యలు ప్రజల నుండి అందాయి. ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలను పరిశీలించిన ఎస్పీ మణికంఠ చందోలు క్షేత్ర స్థాయిలో సమస్యలను పరిశీలించి సత్వరం పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ ఎఎస్పీ ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు, చిత్తూరు డిఎస్పీ సాయినాథ్‌లు పాల్గొని ప్రజల నుండి సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అత్యధికంగా భూతగాదాలకు సంబంధించి 14 అర్జీలు, ఆర్థిక లావాదేవిలు 6, కుటుంబ కలహాలు 4, ఇంటి తగాదాలు, ఆస్తి తగాదాలు, చీటింగ్‌కు సంబంధించి రెండేసీ అర్జీలు అందాయి. అలాగే వేధింపులపై ఒక అర్జీ అందింది.

హత్య కేసులో ముగ్గురు అరెస్టు

బంగారుపాళ్యం, నవంబర్ 25 ప్రభాతవార్త:
ఈ నెల 17వ తేదీ జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. ఇన్స్‌పెక్టర్ కత్తి శ్రీనివాసులు వెల్లడించిన వివరాల మేరకు మండలంలోని దండువారిపల్లికి చెందిన సి.కృష్ణమూర్తి(55)ను అతని అల్లుడు మరో ఇద్దరితో కలిసి ఈ దారుణానికి పాల్పడ్డారు. కృష్ణమూర్తి జంబువారిపల్లి పంచాయతీ నందు వాటర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతని పెద్ద కుమార్తె భర్త గిరిబాబు, మరో ఇద్దరితో కలిసి కృష్ణమూర్తిని హత్య చేశారు. కృష్ణమూర్తి కుమార్తె అల్లుడు గిరిబాబుకు తరచు వివేధాలు తలెత్తువుండేవి. ఆ సమయంలో తన కుమూర్తెకు మద్దతుగా కృష్ణమూర్తి వుండేవాడు. దీంతో కృష్ణమూర్తిపై కక్ష పెంచుకున్న గిరిబాబు తన స్నేహితులు పూర్ణచంద్ర, అబ్దుల్‌తో కలిసి దాడికి పూనుకున్నాడు. కృష్ణమూర్తికి మద్యం సేవింపజేసి రాళ్ళు, బీరు బాటిళ్ళతో ముగ్గురు కలిసి తీవ్రంగా కొట్టారు. తీవ్రంగా గాయపడిన కృష్ణమూర్తి చికిత్స పొందుతూ రాణిపేట సిఎంసి ఆసుపత్రిలో మృతి చెందాడు. మృతుడి కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను జిల్లా కోర్టుకు హాజరు పరచినట్లు ఇన్స్‌పెక్టర్ తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం.. వ్యక్తి అరెస్ట్

శాంతిపురం, నవంబర్ 25 ప్రభాతవార్త
కారులో కర్ణాటక మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు రాళ్లబూదుగూరు పోలీసులు తెలిపారు. కర్ణాటక రాష్ట్రం సుందరపాళ్యకు చెందిన మాదేష్ (30) తన కారులో అక్రమంగా 26వేల విలువ చేసే కర్ణాటక మద్యాన్ని ఆంధ్రకు తరలిస్తుండగా పట్టుకున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ వడివేలు నాయక్ తెలిపారు. కారును, మద్యాన్ని సీజ్ చేసి నిందితుడ్ని కోర్టులో హాజరుపరచినట్లు చెప్పారు. కార్యక్రమంలో బేటప్ప, హరీష్, కృష్ణమూర్తి, మురుగుప్ప పాల్గొన్నారు.

జోనల్ క్రీడల్లో ప్రతిభ కనబరచిన చౌడేపల్లి విద్యార్థులు

చౌడేపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త
పుంగనూరు జోనల్ క్రీడల్లో చౌడేపల్లి ఉన్నతపాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరచారు. సోమవారం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణంలో పుంగనూరు జోనల్‌లోని 6మండలాలకు చెందిన 16కబడ్డీ జట్లు పాల్గొన్నాయి. హోరాహోరీ పోటీల్లో కబడ్డీ సీనియర్ బాలురు, జూనియర్ బాలికలు ప్రథమ స్థానంలో నిలచారు. పుదిపట్ల విద్యార్థులు రెండింటిలోనూ 2వ స్థానాన్ని కైవశం చేసుకొన్నారు. క్రీడల నిర్వహణకు సహకరించిన దాతలను ప్రధానోపాధ్యాయుడు నాగరాజరెడ్డి సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. పుదిపట్ల, చారాల పిడిలు వెంకటేష్, నీలవేణి, పిఇటిలు రాజేంద్ర, మురళి, ఈశ్వర్, పరిమళ, ఉపాధ్యాయులు, దాతలు, స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా వర్ణ లింగేశ్వరస్వామి పూజ

చౌడేపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త :స్థానిక బైసాని కళ్యాణ మండపంలో వర్ణ లింగేశ్వరస్వామి పూజను వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని లలితా ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో బంకమట్టితో 365లింగాలను తయారు చేసి తమలపాకులపై బియ్యం పోసి అందులో పెట్టి పూజలు చేశారు. విశేష సంఖ్యలో వచ్చిన భక్తులకు వాసవీ వనభోజన కమిటీచే భోజన సదుపాయం కల్పించారు.

సమగ్ర కుల గణన జరపాలి

- కలెక్టరుకు వినతి చేసిన బిసి సంక్షేమ సంఘం

చిత్తూరురూరల్, నవంబరు 25 ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా జాతీయ స్థాయిలోతలపెట్టిన జనగణనతో పాటు సమగ్ర కుల గణన జరపాలనీ ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, రాయలసీమ కోఆర్డినేటర్ జ్ఞాన జగదీష్ సంఘ నాయకులతో కలసి జిల్లా కలెక్టరుకు సోమవారం వినతి చేసారు. బ్రిటీష్ కాలంలో జరిపించిన జనగణనలో సమగ్ర కులగణన తప్ప ఇప్పటివరకు స్వతంత్ర భారతంలో ఏ ప్రభుత్వాలు సమగ్ర కుల గణన జరిపించలేదన్నారు. అనాధిగా అణగారిని వర్గాలు, వెనుకబడిన తరగతులకు చెందిన ఓబిసిలు ఆధిపత్యకుల పెత్తందారి శక్తులచేత అణచివేత, దోపిడీలకు గురవుతున్నారన్నారు. భారత్‌ను మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందిస్తామని చెబుతున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం ముందుగా కుల గణనను జరిపి, అత్యధిక జనాభాగా వున్న ఓబిసిలను ఆర్థికంగా అభివృద్ధి చేస్తేనే అది సాధ్యమవుతుందన్నారు. జిల్లా కలెక్టరు ఓబిసిల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని బిసి సంక్షేమ సంఘ తరపున జ్ఞాన జగదీష్ కోరారు.

క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు - డాక్టర్ గుణశేఖర్

సత్యవేడు,నవంబరు 25 ప్రభాతవార్త: పాప్ స్మియర్ వైద్య పరీక్షతో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్‌ని గుర్తించవచ్చని తిరుపతి జిల్లా సత్యవేడు మండలం దాసుకుప్పం పీహెచ్‌సీ వైద్యాధికారి గుణశేఖర్ తెలిపారు. సోమవారం సత్యవేడు 1వ సచివాలయం, సిరునంబుదూరు గ్రామంలో సర్పంచ్‌లు మంజుల రమేష్, జానకి అధ్యక్షతన స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్‌పరీక్ష శిబిరంనిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీడీవో చంద్రశేఖర్ పాల్గొన్నారు. పీహెచ్‌సీ వైద్యులు గుణశేఖర్ మాట్లాడుతూ పింక్ బస్సు ద్వారా కొనసాగుతున్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష శిబిరాలను మండలం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్విమ్స్ శ్రీ బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ మెడికల్ ఆఫీసర్లు చైతన్యభాను, డా. పద్మావతి తదితరులు రోగులను పరీక్షించి పింక్ బస్సు ద్వారా వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ముని రవికుమార్, సునీల్ కుమార్, స్థానిక నాయకులు ఏ.ఆనందన్, ఎంఎల్‌హెచ్‌పీలు పవన్, కౌసల్య, ఏఎన్‌ఎంలు యమున, స్వాతి, హెల్త్ అసిస్టెంట్ షణ్ముగం, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

విప్పగుంటలో ఆక్రమణలు తొలగించండి :టిడిపి నాయకులు

పుత్తూరు, నవంబరు 25 ప్రభాతవార్త :
కెబిఆర్ పురం గ్రామంలోని సర్వే నెంబరు 128/2లో వున్న విప్పగుంటలో ఆక్రమణలు తొలగించాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం తహశీల్దారు డి.సి.వెంకటేశ్వర్లుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం 2.08 ఎకరాల విస్తీర్ణంలో వున్న గుంట స్థానికంగా పాడి పశువుల పెంపకందారులకు ప్రయోజనకరంగా వుందని తెలిపారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈ గుంటను పలువురు ఆక్రమించి ఇళ్లు నిర్మించుకున్నారని తెలిపారు. దీని వల్ల పాడి పశువులకు ఇబ్బంది ఏర్పడుతోందన్నారు. గుంట స్థలం ఆక్రమణల్లో వైసిపియే కాదని తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వారు వున్నా తొలగించాలని స్పష్టం చేశారు. ఇదే గ్రామంలో గాలేరు – నగరి కాల్వకు సంబంధించి భూమిలో వైసిపికి చెందిన ఒక దళితుడు ఆక్రమించుకుని నిర్మించిన అంగడిని రెవెన్యూ శాఖాధికారులు రెండు రోజుల క్రితం తొలగించారన్నారు. అయితే దళితుడు కాబట్టి అతను నిర్మించిన అంగడిని తొలగించారని, ఇతర సామాజిక వర్గాలు విప్పగుంటలో చేసిన అక్రమ నిర్మాణాలను ఎందుకు తొలగించరని ప్రశ్నించారు. దీనికి తహశీల్దారు స్పందిస్తూ ఆక్రమణదారులు ఎవరైనా తమకు ఒకటేనని, త్వరలోనే విప్పగుంట ఆక్రమణలు తొలగిస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో టిడిపి రూరల్ మండల ప్రధాన కార్యదర్శి ఎ.బాలాజీ, నాయకులు మోహనరాజు, నరసరాజు, మగేష్, లోకనాధాచ్చారి, సుబ్రమణ్యం, కుపేంద్ర, కుమార్, వెంకటేష్, సొరకాయలు వున్నారు.

శివుని ఆలయాల్లో కార్తీక మాస పూజలు

పుత్తూరురూరల్, నవంబరు 25 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణం, మండల పరిధిలోని శివాలయాల్లో కార్తీక మాసం సందర్భంగా విశేష పూజలు చేశారు. పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయం రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో, అలాగే మండల పరిధిలోని తిరుమలకుప్పం, నేసనూరు, తొరూరు ఆలయాల్లోని శివాలయాల్లో కూడా విశేష పూజలు, అభిషేకాలు, అలంకరణలు చే

తిరుపతి డివిజన్

అగస్త్యేశ్వరుని సన్నిధిలో అన్నదానం

-కార్తీక మాసం చివరి సోమవారం పోటెత్తిన భక్తులు

చంద్రగిరి, నవంబర్ 2 ప్రభాతవార్త: స్వర్ణముఖీనదీతీరాన వెలసియున్న శ్రీ అగస్త్యేశ్వరస్వామి వారి ఆలయంలో సోమవారం కొత్త శానంబట్లకు చెందిన తూకివాకం సోదరులు భక్తులకు అన్నదానం చేశారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో మహిళలు పెద్దసంఖ్యలో హాజరై ఆలయ ఆవరణలో దీపారాధనలు చేసుకున్నారు. పోటెత్తిన భక్తజన సందోహానికి ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అదేవిధంగా అగస్త్యేశ్వర స్వామి, ఆనందవళ్ళీ అమ్మవారి పట్ల అత్యంత భక్తిప్రపత్తులు కలిగిన తూకివాకం ప్రభాకర్ రెడ్డి, తూకివాకం శాంతమ్మ, తూకివాకం చంద్రారెడ్డి, తూకివాకం ఈశ్వరమ్మ భక్తులకు అన్నదానం చేశారు. కార్తీక సోమవారం స్వామి వారిని మారేడు దళాలతో లక్షబిల్వార్చన గావించి, విశేష అలంకరణలతో భక్తులకు దర్శన సౌకర్యం కల్పించారు.

మహిళలకు చట్టాలపై అవగాహన వుండాలి..!

రామచంద్రాపురం, నవంబర్ 25 ప్రభాతవార్త: మహిళలకు చట్టాలపై అవగాహన వుండాలని ఏపిఎం గురుమూర్తి అన్నారు. సోమవారం జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా వెలుగు కార్యాలయం నుండి ఎంపిడిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టవిరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో సిసి సుధాకర్, అరుణ, పార్వతమ్మ, సంఘమిత్రలు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల దాడులు, ఇద్దరు అరెస్ట్

రామచంద్రాపురం, నవంబర్ 25 ప్రభాతవార్త: యాగప్ప రెడ్డి కండ్రిగలో కోడిపందేలు జోరుగా జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఆదివారం రాత్రి కోడిపందేలా స్థావరంపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రెండు కోడిపుంజులు, 16 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసి, ఇద్దరిని అరెస్ట్ చేశారు. వీరి నుండి రూ.1480/-లు స్వాధీనం చేసుకున్నారు.

మార్పులకు అనుగుణంగా విద్యాబోధన

తిరుపతి, నవంబర్ 25 ప్రభాతవార్త : ఆధునిక మార్పులకు అనుగుణంగా విద్యా బోధనలు జరగాలని అనంతపురం జెఎన్‌టియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్.కృష్ణయ్య అన్నారు. వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మశీ కళాశాల, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం సంయుక్తంగా 5 రోజుల పాటు నిర్వహించే అధ్యాపక డెవలఎమెంట్ కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వల గావించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధ్యాపకులంతా నైపుణ్యాలతో కూడిన విద్యపై దృష్టి సారించాలన్నారు. డిజిటల్ ఫార మ్శీ విద్యార్థులకు ఎంతగానో దాహదపడుతుందన్నారు. అధ్యాపకులు నిరంతర విద్యార్థిగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ ఫార్మాకాలజీ హెచ్ఓడి డాక్టర్ ఉమామహేశ్వర్ రావు, సెవెన్‌హిల్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ జ్యోతి బసిని, తదితరులు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ దుష్ప్రచారాలను నమ్మొద్దు

రేణిగుంట, నవంబరు 25 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా సూపర్‌సిక్స్ పథకాలపై దుష్ప్రచారాలను నమ్మొద్దని రేణిగుంట పట్టణ టీడీపీ అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో వలంటీర్లుగా వ్యవమరించిన కొందరు తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధిపై దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల వాగ్దానాలను ఒక్కొక్కటిగా రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్నదని అన్నారు. అయితే పలువురు వలంటీర్లు పోస్టాఫీసులో ఖాతాలు తెరిచిన వారికే లబ్ధి చేకూరుతుందని ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్న వలంటీర్లు ఎవరు తెలుసుకునే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. వారిపై ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకునేలా అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

వెట్టి చాకిరి చేస్తున్నాం జీతాలు పెంచండి

రేణిగుంట, నవంబరు 25 ప్రభాతవార్త: శ్రీవారి ముఖ ద్వారమైన రేణిగుంట పంచాయతీలో చెత్తాచదారం శుభ్రం చేస్తూ వెట్టిచాకిరి చేస్తున్న తమకు జీతాలు పెంచాలని రేణిగుంట పంచాయతీ కార్మికులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీ కార్మికులు వినతిపత్రం సమర్పించారు. 45 వేల జనాభా కలిగి, సుమారు 115 వీధులు ఉన్న రేణిగుంట పంచాయతీలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పారిశుధ్య పనులు చేస్తున్నామన్నారు. పట్టణంలో నీటి కొరత లేకుండా షిఫ్టుల వారీగా ప్రజలకు నీరు అందిస్తున్నామన్నారు. అధికారులు తమ చాకిరిని గుర్తించడం లేదన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో పారిశుధ్య నీటి సరఫరా కార్మికులు ఉన్నారు.

రాజ్యాంగ దినోత్సవం ఘనంగా జరుపుకుందాం

రేణిగుంట, నవంబరు 25 ప్రభాతవార్త: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని అంబేడ్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబేడ్కర్ స్టార్ కృష్ణ పిలుపునిచ్చారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ అంబేడ్కర్ దాదాపు రెండున్నర సంవత్సరాలు నిర్విరామంగా శ్రమించి ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని సృష్టించారని తెలిపారు. రాజ్యాంగాన్ని 1949వ సంవత్సరం నవంబరు 26వ తేదీ ప్రభుత్వానికి అందజేశారన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని స్టార్ కృష్ణ కోరారు.

వైట్ రిబ్బన్ డే పైన అవగాహన కార్యక్రమం

తిరుపతి విద్య, నవంబర్ 25 ప్రభాతవార్త: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాల యం మహిళా అధ్యయన కేంద్రం లో సోమవారం హ్యూమానిటీస్ బ్లాక్ సెమినార్ హాల్ నందు ఇంటర్నేషనల్ వైట్ రిబ్బన్ డే ను పురస్కరించుకొని మహిళా అధ్యయన కేంద్ర అసోసియేట్ ప్రొఫెసర్.డాక్టర్ డి.ఉమాదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.ఉమాదేవి మాట్లాడుతూ వైట్ రిబ్బన్ డే యొక్క చరిత్రను,ప్రాముఖ్యతను వివరించారు. సీనియర్ ప్రొఫెసర్ టి సీతా కుమారి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశం చరిత్రలో స్త్రీల యొక్క స్వేచ్ఛ,సమానత్వం ఏ విధంగా ఉన్నది క్రమేణ,ఏ విధంగా హింసాత్మకంగా మారినదో వివరించారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

నేషనల్ కమ్యూనల్ హార్మోని వారోత్సవం

తిరుపతి విద్య, నవంబర్ 25 ప్రభాతవార్త: మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్,నేషనల్ ఫౌండేషన్ ఫర్ కమ్యూనల్ హార్మోని ఆదేశం అనుసరించి నవంబర్ 19 నుంచి 25 వరకు వర్సిటీలో నేషనల్ కమ్యూనల్ హార్మోని వీక్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. వర్సిటీలో ఎన్.ఎస్.ఎస్ సెల్ యూనిట్ 2,యూనిట్ 4 ఆధ్వర్యంలో సోమవారం విశ్వవిద్యాలయంలోని అధికారులు, అధ్యాపకులు మరియు ఉద్యోగులు, విద్యార్థులు ఇతర సిబ్బంది ద్వారా అమౌంట్ కలెక్ట్ చేసి,ఆ ఫండ్ ను నేషనల్ ఫౌండేషన్ ఫర్ కమ్యూనల్ హార్మోని సంస్థకు వర్సిటీ తరఫున పంపించడం జరుగుతుంది.ఈ కార్యక్రమ ంలో భాగంగా విశ్వవిద్యాలయం ఇన్చార్జి రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.జె రమాశ్రీ మొదటిగా విరాళాలను అందించి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్ఫేర్ ప్రొ.దక్షిణామూర్తి శర్మ,ఎన్.ఎస్. ఎస్ సెల్ కోర్డినేటర్ డా.ఎ.చందూలాల్ మార్గదర్శకత్వంలో యూనిట్ -2,ప్రోగ్రాం ఆఫీసర్ డా.కనపాల కుమార్,యూనిట్ -4 ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ.వి.సేతురామ్, ఎన్.ఎస్ ఎస్ వాలంటీర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆగమోక్తంగా ఆకాశం దీపం

శ్రీకాళహస్తి,నవంబర్ 25 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం నాలగవ సోమవారం ఆలయంలోని కోట మండపం వద్ద ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి దంపతులు పాల్గొని ఆవిష్కరించారు. వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా పౌరోహితులు అర్థగిరి స్వామి శాస్త్రోక్తంగా పూజలు జరిపారు. ఆలయ డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ సురేష్‌రెడ్డి, ఈ కార్యక్రమాల్లో మాజీ మార్కెటింగ్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు పలువురు పట్టణ ప్రముఖులు, దఫేదార్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ సినీ రజతోత్సవ వేడుకలు

-పాల్గొన్న పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్

తిరుపతి విద్య, నవంబర్ 25,ప్రభాతవార్త: ఎన్టీఆర్ సినీ రజతోత్సవ వేడుకలు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ సెనెట్ హాల్లో ఘనంగా నిర్వహించారు.75 సంవత్సరాల క్రితం,ఎన్టీఆర్ నటించిన మొదటి చిత్రం మనదేశం 1949 నవంబరు 24 విడుదల అయిన రోజు పురస్కరించుకొని మహాబోధి సాహిత్య వేదిక,ఆచార్య జి.బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఎన్టీఆర్ సినీనేయ గోష్టి-వజ్రోత్సవ వేడుకలు సోమవారం ఎస్వియూ సెనెట్ హాల్ లో వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్వియూ ఉపకులపతి ఆచార్య చిప్పాడ అప్పారావు, పూతలపట్టు శాసన సభ్యులు డా.కలికిరి మురళీ మోహన్,రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు, బొబ్బిలి వారుసులు బహు ముఖ ప్రజ్ఞాశాలి వి.ఏ.కే రంగారావు, ప్రముఖవక్త ఆచార్య సత్య వాణి,ఎన్టీఆర్ పీహెచ్డీ పరిశోధకులు దాసన్నగారి కృష్ణమూర్తి పాల్గొన్నారు. తొలుత అతిథులచే జ్యోతి ప్రజ్వలన అనంతరం జలదీప ప్రజ్వలనం చేసి అతిథులు మాట్లాడుతూ ఎన్టీఆర్ సినిరంగ ప్రవేశం నుండి ఎదిగిన ప్రస్థానం గురించి చక్కగా వర్ణించారు.ఎన్టీఆర్ పాత్రల్లో, పాటల్లో, నటనలో ఆణువుణువూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల శైలీలో వుంటాయని,ప్రతీ చిత్రంలో పేదవారి గురించి సమాజం ఎదుర్కొంటున్న అనేక సాంఘిక సమస్యల గురించిన కథలూ చూపిస్తూ,ప్రజలను, చైతన్య పరిచే అనేక అంశాలు ఉండటం విశేషం అన్నారు. అతిథులను మోమెంటో, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఘనంగా ఆర్కాట్ కృష్ణప్రసాద్ జన్మదిన వేడుకలు

తిరుపతి హెల్త్, నవంబర్ 25 ప్రభాతవార్త : తిరుపతి అనంతవీధి కూడలిలోని కార్యాలయంలో జనసేన నాయకులు, రాష్ట్ర బలిజసేన అధ్యక్షులు, సమాజ సేవకుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్ జన్మదిన వేడుకలు వివిధ సేవ సంఘాల ప్రతినిధుల, జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటగా తిరుపతి శాసనసభ్యులు అరణి శ్రీనివాసులు ఆర్కాట్ కృష్ణప్రసాద్‌కి స్వీట్స్ తినిపించి ఆక్షింతలతో ఆశీర్వదించి దీవెనలు అందజేశారు. తర్వాత తిరుపతిలోని వివిధ వాకర్స్ అసోసియేషన్ నాయకులు, జనసేన నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ సేవ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆర్కాట్ కృష్ణప్రసాద్ సమాజసేవ కోసం ఎల్లప్పుడు పరితపిస్తారని అటువంటి వ్యక్తులు ఉన్నతపదవులు అలంకరించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ సురేష్, గోపి, సుబ్బయ్య, ప్రకాష్, శాంతి, మునిబాబు, సాయి, ఆనంద్, శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

మా బిడ్డలకు రక్షణ కల్పించండి!

తిరుపతి హెల్త్, నవంబర్ 25 ప్రభాతవార్త : ఇస్కాన్ టెంపుల్, వినాయక నగర్ కోట్రస్‌లో నివాస ముంటున్న ప్రభుత్వ ఉద్యోగి కృష్ణ ప్రసాద్ కుమార్తె నాగవర్ధిని కుటుంబంలోని కలహాలను అవకాశంగా తీసుకుని యూట్యూబర్ హేమాద్రి వారి మధ్య చిచ్చు పెట్టి విడాకులు తీసుకోమని ప్రేరేపించి, అభం శుభం తెలియని అమాయకురాలు నాగవర్ధిని అనుభవిస్తున్నాడని నాగవర్తిని భర్త లచ్చిరాం, తల్లి శ్యామల కుమారిలు ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో సోమవారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ దిశా పోలీస్ స్టేషన్ వద్ద మహిళలు ఎవరైనా కుటుంబ కలహాలతో ఫిర్యాదు చేయడానికి వస్తే... వారిపై టార్గెట్ పెట్టడం, వారిని నమ్మించి వారి శీలాన్ని దోచుకోవడం యూట్యూబర్ హేమాద్రి దిన చర్యగా పెట్టుకున్నాడని ఆరోపించారు. హేమాద్రికి కొంతమంది పోలీసుల అండదండలు ఉన్నట్లు వీరు ఆరోపించారు. అలిపిరి పోలీస్ స్టేషన్‌లో కూడా ఈ కేసు పై విచారణ జరిగిందన్నారు. అయినా తమకు న్యాయం జరగలేదన్నారు. హేమాద్రి నాగవర్ధినిని చేతిలో పెట్టుకుని తమ కుటుంబానికి ఆడ దిక్కుతో పాటు చిన్న బిడ్డలను దూరం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ స్పందించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని వేడుకున్నారు.

ప్రమాదవశాత్తు మేడపై నుండి పడి వ్యక్తి మృతి!

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 25 ప్రభాతవార్త : ధనలక్ష్మి నగర్‌లో మూడవ అంతస్తు అద్దె ఇంట్లో నివసిస్తున్న మోహర్ సింగ్ (34) అనే వ్యక్తి ప్రమాదవ శాత్తు పడిపోవడంతో మరణించిన సంఘటన చోటు చేసుకుంది. తిరుపతి రూరల్ ఎస్ఐ రామకృష్ణ వివరాల మేరకు రాజస్థాన్‌కు చెందిన మోహర్ సింగ్ తన అన్న రామకుమార్, రూమ్‌మేట్లు ముకేశ్, పింటూలతో కలిసి అక్కడ నివసిస్తున్నాడు. ఈ నెల 24వ తేది ఆదివారం రాత్రి భోజనం తర్వాత ఫోన్ మాట్లాడతానని పై అంతస్తుకు వెళ్లిన మోహర్ సింగ్, తెల్లవారుజామున ఇంటి వెనుక పడి తలకు తీవ్ర గాయంతో కనిపించాడు. రామకుమార్, అతని రూమ్‌మేట్లు కలిసి బాధితుడిని వెంటనే రుయా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు మృతి చెందినట్లు ప్రకటించారు. మోహర్ సింగ్ తరచూ నీటి ట్యాంకు దగ్గర కూర్చుని ఫోన్ మాట్లాడడం కారణంగా ప్రమాదవశాత్తు మూడవ అంతస్తు నుండి కిందపడి మరణించినట్లు అనుమానిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 26 వినతులు

-అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 25 ప్రభాతవార్త : తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి 26 వినతులు వచ్చాయని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 26 మంది వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతులు అందించారు. అందులో ముఖ్యంగా టి. డి.ఆర్. బాండ్లు ఇప్పించాలని, వీధుల్లో చెత్త తొలగించాలని, టిడ్కో ఇండ్లు ఇప్పించాలని, డ్రెయినేజీ కాలువలు శుభ్రం చేయాలని కోరారని తెలిపారు. కాగా పి.జి.ఆర్.ఎస్.లో పాల్గొన్న డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ మాట్లాడుతూ తమ వార్డు తో పాటు, నగరంలోని పలు వార్డుల్లో సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చినా ఇంకా పరిష్కరించలేదని అన్నారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరిం చాలని కార్పొరేటర్ ఆర్.సి.మునికృష్ణ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, డి.ఈ.లు, ఏ.సి.పి.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు అందుబాటులో ఉంటారు: జిల్లా ఎస్పి

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 25 ప్రభాతవార్త : జిల్లా పోలీస్ కార్యాల యంలో ప్రజల నుండి 74 ఫిర్యాదులు వచ్చాయని ఎస్పి సుబ్బరాయుడు పేర్కొన్నారు. జిల్లా నలుమూలల నుండి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి 74 ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించి సకాలంలో విచారించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని ఆ ఫిర్యాదులను కూడా ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణిస్తామని ఎస్పీ జిల్లా ప్రజలకు తెలిపారు.

ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

-ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణాచారి

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 25 ప్రభాతవార్త : ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణాచారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డిఎస్పి మాట్లాడుతూ ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణ చారి, కేసుల వివరాలు వెల్లడించారు. తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్లపై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 33 మంది ముద్దాయిలను 4 వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి నందు హాజరు పరచగా గౌరవ జడ్జి గ్రంధి శ్రీనివాస్ గారు ఒక్కొక్కరికి 10,000 చొప్పున మొత్తం 33 మందికి 3,30,000 జరిమానా విధించారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, అభినందించినారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

చరిత్రను గుర్తుచేసేదే సాంఘిక శాస్త్రం

తొట్టంబేడు, నవంబర్ 25 ప్రభాతవార్త : విజయనగరంలో జరిగిన రాష్ట్ర స్థాయి సాంఘికశాస్త్ర దినోత్సవం 2024 భాగంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తికి సమీపంలోని ఊరందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న కూనాటి సురేష్‌ను ఘనంగా సత్కరించారు. ఈసమావేశంలో ఉత్తరాంధ్ర ఎంఎల్‌సి రఘువర్మ, ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి చిరంజీవి, ఉత్తరాంధ్ర మాజీ ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఆదె శ్రీనివాసులునాయుడు, విజయనగరం జిల్లా ఎంఈఓ మాణిక్యనాయుడు, పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ అధికారితిరుపతి నాయుడు, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎంఈవో బ్రహ్మజీరావులు పాల్గొన్నారు. విద్యార్థులకు అనేఆన్‌లైన్ క్లాసులు నిర్వహించడం, యూట్యూబ్ చానల్ నిర్వహించడం వెబైట్స్ నిర్వహించడం ఆండ్రాయిడ్ యాప్స్‌ను తయారు చేయడం, రేడియో పాఠశాలు రచించడం వంటి సేవలకు సురేష్‌ను సత్కరించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో సోషల్‌ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కెఎస్‌వి.కృష్ణారెడ్డి, విజయనగరం ఫోరం అధ్యక్షులు రాంబాబు, గౌరవాధ్యక్షుడు ఎల్లంనాయుడు పాల్గొన్నారు.

27న ఎస్వీఏ పురుషుల డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

తొట్టంబేడు, నవంబర్ 27 ప్రభాతవార్త : శ్రీస్వామి విద్యాప్రకాశనంద పురుషుల డిగ్రీ కళాశాలలో శ్రీకాళహస్త జెకెసి విభాగం ఆధ్వర్యంలో ఈనెల 27న బుధవారం జాబ్‌మేళాను నిర్వహిస్తున్నారు. ఈ జాబ్‌మేళాకు డిక్సన్ టివి మ్యాను ప్యాక్చరింగ్ అసెంబ్లింగ్ ఆపరేటర్ క్వాలిలీ పోస్టుకు 10వ తరగతి నుంచి డిగ్రీ, ఐఐటి, డిప్లొమా చేసిన వారు పురుషులు, మహిళలు 18 నుంచి 30 ఏళ్ళ తరబడి వారు అర్హులన్నారు. హాజరుకావాల్సిన వారు తమ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు, బ్యాంకు పాసుపుస్తకం, పాన్‌కార్డు, మూడు పాస్‌పోస్టు పోటోలు తీసుకురావాలన్నారు. వివరాలకు 9440502338, 9440019263 నంబర్లకు పోన్‌చేసి తెలుసుకోవచ్చన్నారు.

నేటి నుంచి మండలంలో స్పెషల్ ఆధార్ క్యాంపు

తొట్టంబేడు, నవంబర్ 25 ప్రభాతవార్త : మండలంలో స్పెషల్ ఆధార్‌కార్డు క్యాంపులను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సురేంద్రనాథ్ తెలిపారు. నేడు పూడి గ్రామంలోను, 27న చియ్యవరంసచివాలయం పరిధిలోని పిల్లమేడు గ్రామంలోను 28న రౌతుసూరమాల గ్రామంలోను29న చియ్యవరం, పెద్దకన్నలి పరిధిలోని పెద్దకన్నలిలో 26, 27 తేదీన 28న పొయ్య, తాటిపర్తి గ్రామాల్లో స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు మరియు హెచ్ఎంలకు ఈ ఆధార్‌కార్డు గురించి తెలియజేయాలని ఎంపిడిఓ తెలిపారు.

ఆకట్టుకున్న నృత్యప్రదర్శన

శ్రీకాళహస్తి, నవంబర్ 25 ప్రభాతవార్త : కార్తీక మాసం సందర్భంగా అన్నయమ్య డ్యాన్స్ అకాడమీ మరియు ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఆదివారం ఎస్వీ యూనివర్సిటీలో సుమారు 1200 మందితో సామూహిక కోలాటలు ప్రదర్శనలు నిర్వహించి వండర్‌బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు. ఈసందర్భంగా కళాకారులను పలువురు అభినందించారు

నియంత్రణకు హైవేలో బోర్డులు ఏర్పాటు : డిఎస్పీ

తొట్టంబేడు, నవంబర్ 25 ప్రభాతవార్త : రేణిగుంట నుంచి నాయుడుపేట వరకు నిర్మిస్తున్న ఆరులైన్ల రోడ్డు నిర్మాణ పనులు 90శాతం పూర్తయిన విషయం విదితమే. ఈనేపథ్యంలో హైవేల్లో రోడ్డు ప్రమాదాల్లో పలువురు మృతిచెందుతున్నారు. ఈపనులు మెగా కంపెనీ పూర్తిచేస్తున్న విషయం విదితమే. ఈనేపథ్యంలో ప్రమాదాల నియంత్రణకు హైవేలో ఎక్కడ బోర్డులు ఏర్పాటు చేయడంతోపాటు సర్వీసు రోడ్డువద్ద ఏఏ గ్రామాలకు వెళ్ళాలన్న బోర్డులను కంపెనీ అధికారులతో చర్చించి బోర్డులు ఏర్పాటు చేశారు. సోమవారం టుటౌన్ సిఐ వెంకటేశులతో కలసి హైవేరోడ్డును డిఎస్పీ నరసింహమూర్తి పరిశీలించారు. వాహనదారులు కూడా ఈమార్గంలో అత్యధిక వేగంతో రాకుండా తమ కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని తలకు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలన్నారు.

శివయ్యసేవలో మాజీ టిటిడి చైర్మెన్

శ్రీకాళహస్తి,నవంబర్ 25 ప్రభాతవార్త : కార్తీక మాసం చివరి సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయంకు తిరుపతి మాజీ శాసనసభ్యుడు, టిటిడి మాజీ చైర్మెన్ చదలవాడ కృష్ణమూర్తి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆయన రాక సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయ మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల దర్శనానంతర

మహిళల భద్రత మనందరి బాధ్యత

కోట, నవంబర్ 25 ప్రభాతవార్త : మహిళ మనిషి పుట్టుకకు మూలం. ఈ సృష్టి కొనసాగడానికి ఆమే సర్వం. అలాంటి అతివలపై జరుగుతున్న అఘాయిత్యాలు, అకృత్యాలు సభ్యసమాజం తలదించుకునేలా చేస్తున్నాయి. మానవత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. సోమవారం అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినం సందర్భంగా ఐకెపి కార్యాలయం నుంచి బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తహశీల్దార్ జయజయరావు, ఎంపిడిఓ వేణు, ఎపిఎం అనిల, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎపిఎం అనిల మాట్లాడుతూ మహిళలు నిత్యం ఎక్కడో ఒకచోట చిత్రహింసలకు, లైంగిక వేధింపులకు గురికావడం, ప్రాణాలు కోల్పోవడం వంటి సంఘటనలు వింటున్నామన్నారు. చిన్నారులపై లైంగిక దాడులు, కౌమార వయస్సులో ప్రేమ పేరిట బాలికలు మోసపోతున్న ఘటనలు, చిన్న వయస్సులోనే ఆకర్షితులై అత్యాచారాలకు గురవుతున్న సంఘటనలు నిత్యం చూస్తున్నామన్నారు. ప్రభుత్వం జెండర్ ప్రచార కార్యక్రమాలను నేటి నుంచి డిసెంబర్ 23వ తేదీ వరకు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదుపు మహిళలు పాల్గొన్నారు.

హనుమాన్‌నగర్‌లో హై ఓల్టేజితో ప్రజల ఇక్కట్లు

కోట, నవంబర్ 25 ప్రభాతవార్త : కోట మండలం చెందోడు పంచాయతీలోని హనుమాన్‌నగర్ ప్రజలకు విద్యుత్ కష్టాలు తప్పడం లేదు. గత సంవత్సరం నుంచి ఆ ప్రాంతంలో తరచుగా హై ఓల్టేజి, లో ఓల్టేజి కారణంగా ఇళ్లలో విద్యుత్ పరికరాలు కాలిపోతున్నాయని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న ఈ హనుమాన్ నగర్‌కు విద్యుత్ వైర్లు సక్రమంగా లేకపోవడం వలన హై ఓల్టేజి వస్తుందన్నారు. విరిగిపోయిన పాత స్తంభాలపై జిఐ వైరు వేసి లాగడంతో తరచూ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. ఏమాత్రం పెద్ద గాలులు వీచినా స్తంభాలు విరిగి ఎక్కడ నివాస ప్రాంతాలపై పడతాయో అని మరోపక్క ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి కొత్త స్తంభాలు వేసి విద్యుత్ లైన్లు అమర్చాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు.

పేద,మధ్య తరగతి ప్రజల అండతోనే ఎమ్మెల్యే అయ్యాను

గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

గూడూరు, నవంబర్ 25 ప్రభాతవార్త : అసెంబ్లీ సమావేశాల్లో గూడూరు నియోజకవర్గంలోని పలు సమస్యలపై గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడారు. నియోజకవర్గంలో 15 మందికి, 17 లక్షల 11 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించామన్నారు. ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవాలని అలాగే నాయకులు సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని తెలిపారు. గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్ కుమార్, నెలబల్లి భాస్కర్ రెడ్డి, బిల్లు చెంచురామయ్య, రహీం, పులిమి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు రాజు తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్ సాధించిన తరుణిష్ అభినందించిన ఎమ్మెల్యే

గూడూరు, నవంబర్ 25 ప్రభాతవార్త : గూడూరు పట్టణానికి చెందిన కె.తరుణిష్ జత్య గుజరాత్ లో జరిగిన అండర్ 17 ఆర్చరీ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే పాశం కుమార్ గూడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో అభినందనలు తెలియజేశారు. శీలం కిరణ్ కుమార్, పొనక మల్లికార్జున రెడ్డి. ఆర్చరీ కోచ్ శివశంకర్‌లు ఉన్నారు.

రౌడీయిజం చేస్తే సహించేది లేదు : ఎమ్మెల్యే

నియోజకవర్గంలో ఎంతటి వారైన రౌడీయిజంను చేస్తే ఉపేక్షించవద్దని, ఎవరు సిఫార్సు చేసిన వదలొద్దు అని పోలీస్ అధికారులతో తన స్వగృహం నందు సమావేశం ఏర్పాటు చేసి సూచనలు చేసారు. సోమవారం గూడూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి పోలీస్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐలు శేఖర్ బాబు, కిషోర్ బాబు ,ఎస్కే హుస్సేన్ భాష, శ్రీనివాస్, ఎస్సైలు సురేష్ బాబు ,మనోజ్ కుమార్ ,బి గోపాల్, సుబ్రహ్మణ్యం రాజు తదితరులు పాల్గొన్నారు.

రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వార్షికోత్సవం

చిల్లకూరు, నవంబర్ 25 ప్రభాతవార్త : రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ 8వ వార్షికోత్సవం సందర్భంగా చిల్లకూరు మండలం చేడిమాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కేక్ కట్ చేసి, ఘనంగా జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యుడు బాబు, ప్రధానోపాధ్యాయులు సుధాకర్, మునికిష్ణ, శ్రీను, ఉపాధ్యాయులు రాజేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిట్టమూరులో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం

చిట్టమూరు, నవంబర్ 25 ప్రభాతవార్త : చిట్టమూరులో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ర్యాలీ నిర్వహించారు. మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలని, ఆరుబయట మల విసర్జన చేయరాదని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ మహేష్, స్వచ్ఛభారత్ మిషన్ ఎంఆర్‌సి పూర్ణచంద్ర, బోర్ మెకానిక్ చెంగయ్య, ఉపాధ్యాయులు, స్కూలు పిల్లలు పాల్గొన్నారు.

స్త్రీశక్తి భవనంలో జండర్ క్యాంపెయిన్

చిట్టమూరు, నవంబర్ 25 ప్రభాతవార్త : చిట్టమూరులోని స్త్రీశక్తి భవనంలో సోమవారం జెండర్ క్యాంపెయిన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా విద్య, బాల్య వివాహాలు, మహిళలపై జరిగే వివిధ హింసలపై తెలియజేశారు. మహిళలకు చట్టాలపై సోమవారం నుంచి డిసెంబర్ 23వ తేదీ వరకు నెలరోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందని అధికారులు తెలిపారు. మహిళా సంఘాల్లో, సంఘబంధాల్లో, సంఘమిత్రలో ఈ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఇందులో భాగంగానే సోమవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని న్యూఢిల్లీ నుంచి లైవ్ ద్వారా మహిళా సంఘాల సభ్యులు వీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ, ఏపీఎం, సీసీలు, సంఘ సభ్యులు హాజరయ్యారు.

మాదక ద్రవ్యాలపై విద్యార్థులు అవగాహన కలిగివుండాలి

నాయుడుపేట టౌన్, నవంబరు 25 ప్రభాతవార్త : మాదక ద్రవ్యాలపై విద్యార్థులు అవగాహన కలిగివుండాలని గూడూరు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిన్‌టెండెంట్ ఊహసిరి అన్నారు. ఆమె ఆధ్వర్యంలో నాయుడుపేట ఎక్సైజ్ అధికారులు ప్రభుత్వ జూనియర్ కాలేజిలో చదువుతున్న విద్యార్థులకు మాధక ద్రవ్యాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గూడూరు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిడెంట్ ఊహసిరి మాట్లడుతూ మత్తు పదార్థాలకు యువత బానిసలు కాకుండ దూరంగా ఉండాలన్నారు. గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహించరాదన్నారు. ప్రభుత్వ నిబంధనల మెరకే భ్రాందిషాపులు నిర్వహించాలని ఆమె సూచించారు ఈకార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ సిఐ భాలకృష్ణ, నాయుడుపేట సిఐ అరుణకుమార్,ఎస్సై గంగాధర్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

వేలూరు జనార్ధన్‌రెడ్డి కన్నుమూత

- వేలూరు మురళీరెడ్డి, కళ్యాణ్‌రెడ్డిలకు పలువురి పరామర్శ

పెళ్లకూరు, నవంబర్ 25 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణారెడ్డి తండ్రి వేలూరు జనార్ధన్‌రెడ్డి (88) సోమవారం పెళ్లకూరు మండలం శిరసనంబేడు గ్రామంలోని స్వగృహంలో అనారోగ్యంతో మృతిచెందారు. సమాచారం అందుకున్న పలు పార్టీల నాయకులు శిరసనంబేడులోని మురళీకృష్ణారెడ్డి స్వగృహానికి చేరుకున్నారు. జనార్ధన్‌రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సాయంత్రం నిర్వహించిన అంత్యక్రియలను జనార్ధన్‌రెడ్డి మనవడు కెఆర్ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్, టిడిపి యువ నాయకుడు వేలూరు కల్యాణ్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. పరామర్శించిన వారిలో నాయుడుపేట ఎఎంసి మాజీ ఛైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్‌రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు, జీలపాటూరు సర్పంచ్ కందమూడి శివకుమార్, శిరసనంబేడు సర్పంచ్ గుంటపూడి పెంచలయ్య, టిడిపి సీనియర్ నాయకులు పేరం రమేష్‌నాయుడు, పాపాడి రాజగోపాల్‌రెడ్డి, కాటూరు గోపాల్‌రెడ్డి, జివిఆర్ నాయుడు, మస్తాన్‌రెడ్డి, వైసీపీ నాయకులు కలికి మాధవరెడ్డి, చిందేపల్లి మధుసూదన్‌రెడ్డి, చెంబేడు ఎంపిటిసి రవిరెడ్డి తదితరులు ఉన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.2.50 లక్షలు విరాళం

సూళ్లూరుపేట, నవంబర్ 25 ప్రభాతవార్త : ది మద్రాస్ చిల్లీ మర్చంట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సోమవారం అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు వరద బాధితుల సహాయార్థం రెండు లక్షల 50 వేల రూపాయల చెక్కును తిరుపతి పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి నేతృత్వంలో అందజేశారు. ప్రస్తుతం ఈ చెక్కును అందజేసిన అసోసియేషన్ వారు సూళ్లూరుపేట నియోజకవర్గంలోని దొరవారి సత్రం మండలానికి చెందిన మోదుగులపాలెం గ్రామస్థులు. వీరు చెన్నైలో స్థిరపడి, విజయవాడలో వచ్చిన వరదలకు స్పందించి ఈ విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్‌కు చెందిన శివకుమార్, బాలకోటి, హిమాన్‌బాషా, చెన్నకేశవులు, సెంథిల్‌కుమార్, ధనుంజయనాయుడు, శ్రీనివాసులు ఉన్నారు.

ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించండి

సూళ్లూరుపేట, నవంబర్ 25 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలో అస్తవ్యస్తంగా ఉన్న ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సీఐ మురళీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. బజారు సెంటర్లో తరచూ ట్రాఫిక్ రద్దీ కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే ప్రధాన కూడళ్లలో కూడా ఇదే పరిస్థితి ఉందని, దీనిపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆనంద్‌బాబు, లక్ష్మీ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు

సూళ్లూరుపేట, నవంబర్ 25 ప్రభాతవార్త : ఇటీవల మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయధంకా మోగించిన సందర్భంగా సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక బజారు సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రధాని మోడీ పాలనలో పేద ప్రజలకు పట్టెడన్నం పెట్టాలన్న లక్ష్యంతోనే ఈ అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తన్నీరు శేషగిరిరావు, ఇమ్మనేని చెన్నకేశవరావు, శ్రీనివాసులురెడ్డి, పి.ఆదినారాయణరెడ్డి, సాగర్, బెజవాడ విజయమ్మ, సుజన్‌రావు, రామ్మూర్తి, యలమందయ్య, ఆరణి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పట్టణ అధ్యక్షుడి సస్పెన్షన్

సూళ్లూరుపేట, నవంబర్ 25 ప్రభాతవార్త : సూళ్లూరుపేట పట్టణ వైసీపీ అధ్యక్షుడిగా పనిచేస్తున్న కళత్తూరు శేఖర్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఉమ్మడి నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి సోమవారం ఆదేశాలు జారీ చేశారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య శాసనసభ ఎన్నికల్లో శేఖర్‌రెడ్డి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శేఖర్‌రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

తడ ఆలయాల్లో కార్తీక సోమవారం పూజలు

తడ, నవంబర్ 25 ప్రభాతవార్త : తడ ఆలయాల్లో సోమవారం కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముఖ్యంగా శివాలయాల్లో మహిళలు దీపాలు వెలిగించారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో భక్తులు ఉదయం నుంచే శివాలయాలకు తరలివెళ్లి పూజల్లో పాల్గొన్నారు. వాటంబేడు, మాంబట్టు, బోడిలింగాలపాడు, పాటిమిట్ట, వేనాడులోని శివాలయాల్లో ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు జరిపారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

తడ, నవంబర్ 25 ప్రభాతవార్త : తడ మండలం అనపగుంట సమీపంలో సోమవారం ఉదయం రైలు ఢీకొని సుమారు 60 ఏళ్ల వయస్సు ఉన్న గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. రైలు పట్టాలు దాటుతుండగా మధురై నుంచి చండీఘడ్ వెళుతున్న ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఇతని ఆధారాలు దొరకలేదని రైల్వే పోలీసులు తెలిపారు. పసుపు రంగు చొక్కా, కాఫీ కలర్ డిజైన్ లుంగీ ధరించిన ఇతని కుడిచేతిపై పచ్చబొట్టు ఉందని, సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రికి మార్చురీకి శవాన్ని తరలించామని వారు పేర్కొన్నారు.రైల్వే ఎస్ఐ వై.చంద్రశేఖర్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తుల దినం ఏర్పాటు : ఎమ్మెల్యే

వెంకటగిరి, నవంబర్ 25 ప్రభాతవార్త : ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదికలో వచ్చే సమస్యలను త్వరగా తిను పరిష్కరించాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తాసిల్దార్ రాంబాబు ఆదేశించారు. వెంకటగిరి తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే పాల్గొని వినతి పత్రాలు స్వీకరించారు. మండలంలో సమస్యలపై వచ్చిన వినతి పత్రాలు ఎన్ని పెండింగ్లో ఉన్నాయని తాసిల్దార్ని అడిగి తెలుసుకున్నారు. తొందరగా పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చే సోమవారం బహిరంగంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక సభను నిర్వహిస్తామని చెప్పారు. ఆయన వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి జి నాగేశ్వరరావు. మాజీ జెడ్పిటిసి రామచంద్రయ్య నాయుడు,మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

యుటిఎఫ్ అధ్యక్షులుగా సరస్వతి శ్రీనివాసులు ఎన్నిక

బాలాయపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్తమండల యూటీఎఫ్ అధ్యక్షులుగా సరస్వతి శ్రీనివాసులు అద్యక్షులుగా పఠాన్ ఫిరోజ్ ఖాన్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పింజల వీరయ్య కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో వీరిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎం నరేంద్ర చౌదరి, టి ఉషారాణి, ప్రధాన కార్యదర్శి పట్నం కృష్ణమూర్తి, కోశాధికారి మన్నేటి చలపతి, కార్యదర్శులు సురేంద్రబాబు, బాలాజీ రాజు, మాధవి లత, గణేష్, చంచమ్మ, వెంకటరాజమ్మ తదితరులు ఎన్నికయ్యారు.

వరిలో మేలైన వ్యవసాయ పద్ధతులపై శిక్షణ

వాకాడు, నవంబర్ 25 ప్రభాతవార్త : వరిలో మేలైన వ్యవసాయ యాజమాన్య పద్ధతులను పాటించి అధిక దిగుబడును పొందాలని జిల్లా వనరుల కేంద్రం తిరుపతి ఏవో కె.వి శ్రీనివాసులు అన్నారు. సోమవారం వాకాడు పంచాయతీ పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో మేలైన సాంకేతిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం వాకాడు వ్యవసాయ శాఖ అధికారిని దీప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో దీప,గ్రామ వ్యవసాయ అసిస్టెంట్ లక్ష్మయ్య, రాంబాబు, రైతులులు పాల్గొన్నారు.

ట్రాన్స్ఫార్ ధ్వంసం చేసి పరికరాల చోరీ

వాకాడు, నవంబర్ 25 ప్రభాతవార్త : గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి ఆక్వాగుంట్లో ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి అందులో ఉన్న వస్తువులు అపహరణ చేశారని సోమవారం వాకాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు వాకాడు మండలం తిరుమూరు గ్రామంలోని కండ్రిగ ప్రదేశం వద్ద ఆక్వా గుంటలో ఉన్న 25 కే.వి ట్రాన్స్ఫారం ను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అందులో ఉన్నటువంటి విలువైన పరికరాలను అపహరణ చేశారని తెలిపారు, సోమవారం ఉదయం యధావిధిగా చుట్టుపక్కల ఆక్వా సాగు చేస్తున్న దారులు ఆ ప్రదేశం వద్ద పడివున్న ధ్వంసమైన ట్రాన్స్ఫారం చూసి ఫిర్యాదు చేసారు. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రామ్మూర్తినాయుడు కుటుంబానికి పరామర్శ

కోట, నవంబర్ 25 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోదరుడు నారా రామ్మూర్తినాయుడి కుటుంబాన్ని సోమవారం కోటకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి నారావారిపల్లెకు వెళ్లి పరామర్శించారు. నారా రామ్మూర్తినాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నారా రామ్మూర్తినాయుడు కుమారులు గిరీష్, రోహిత్‌లతో మాట్లాడి ధైర్యం చెప్పినట్లు తెలిపారు.

గత ప్రభుత్వంలో రూ. 6వేల కోట్లకుపైగా బకాయిలు

- వసతిదీవెనతో విద్యార్థులకు టోకరా - విద్యార్థులకు అండగా కూటమి ప్రభుత్వం

- దశల వారీగా పాతబకాయిలు చెల్లిస్తామని మంత్రి లోకేష్ హామీ -పాత ఫీజు రీఎంబర్సుమెంటు విధానం అమలకు జీవో జారీ - ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవి నాయుడు

తిరుపతి హెల్త్, నవంబర్ 25 ప్రభాతవార్త : మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారని, తక్షణమే వారి కుటుంబ సభ్యులు, పార్టీ సన్నిహితులు మానసికవైద్యులతో చికిత్స ఇప్పించాలని ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు సూచించారు. రాష్ట్రంలోని విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థులకు గడ్డుపరిస్థితులు ఏర్పడ్డాయంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను రవినాయుడు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ నాలుకకు అడ్డూఅదుపు లేదని, నోటికొచ్చిన విధంగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. జగన్ నీలా నీఛంగా మాట్లాడే నైజం మా ప్రభుత్వానికి లేదన్నారు. జగనన్న విద్యాదీవెన రూ.3200కోట్లు బకాయిలు పెట్టింది, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు సంబంధించి రూ.2456 కోట్లు బకాయిలు పెట్టింది నువ్వు కాదా అని ధ్వజమెత్తారు. అక్షరాల దాదాపు రూ.6వేల కోట్లకుపైగా నీ హయాంలో విద్యార్థులకు అందకుండా ఆపేశావంటూ దుయ్యబట్టారు.

అర్జీదారుల సమస్యలకు సకాలంలో పరిష్కారం చూపాలి

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 25 ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతతో సకాలంలో అర్థవంతగా పరిష్కారం చూపాలని రీ ఓపెన్ కు తావు లేకుండా అర్జీదారుని సంతృప్తి మేరకు పరిష్కారం చూపాలని కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓలు అధికారులు అందరూ పీ జి ఆర్ ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను త్వరిత గతిన అర్థవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, స్పందన ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. మొత్తం 222 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

గూడూరు డివిజన్

ఇక పుంగనూరులో ఆటలు సాగవు

- జనసేన వేణుగోపాల్‌రెడ్డి

పుంగనూరు,నవంబరు 25 ప్రభాతవార్త : పవన్‌కళ్యాణ్ పుంగనూరుకు అండగా ఉన్నంతకాలం ఇక ఎవరి ఆటలూ సాగవని జనసేన నాయకుడు డాక్టర్ ఎన్.వేణుగోపాల్‌రెడ్డి హెచ్చరించారు. ఇంతకాలం దాతగా ఉన్న ఆయన ఇటీవల పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో పార్టీలో చేరిన అనంతరం తొలిసభ శంఖారావంను నియోజకవర్గ కేంద్రంలో సోమవారం నిర్వహించారు. పదిహేనేళ్లుగా ప్రజాసేవా రంగంలోఉన్న వేణుగోపాల్‌రెడ్డి జనసేలో చేరిన తరువాత చేపడుతున్న బహిరంగసభ శంఖారావం సభకు నియోజకవర్గ నలుమూలల నుంచి వేలాదిగా జనం తరలివచ్చారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలను ఇంతకాలం మోసంచేశారని, ప్రశాంతమైన ఊరిలో మంటలు రేపారన్నారు. పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితోనే తాను రాజకీయాలలోనికి వచ్చానని, నియోజకవర్గాన్ని అన్నివిధాలా వృద్ధిలోనికి తీసుకురావడానికి తాను అండగా ఉంటానని ఆయన స్వయంగా తనకు హామీ ఇచ్చారన్నారు. పవన్‌కళ్యాణ్ తన స్వంత నిధులతో తనను నముకున్న వారికి రోజుకు రూ.2కోట్లు ఖర్చుపెట్టిన కార్యకర్తలను కాపాడుకున్నారని తిరుపతి, చిత్తూరుజిల్లాల అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. కౌలురైతులను ప్రభుత్వం పట్టించుకోకపోతే, రూ.30 కోట్లు ఖర్చుపెట్టారని, రాష్ట్రంలో పవన్‌కళ్యాణ్‌లా పుంగనూరులో వేణుగోపాల్‌రెడ్డి దాతలుగా కీర్తించబడుతారన్నారు. పుంగనూరులో జనసేన జెండా ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు శివకుమార్‌రెడ్డి,విరూపాక్షి, రమణ,చిన్నాలతో పాటూ వందలాది మంది కార్యకర్తలు, వేలాదిగా జనం పాల్గొన్నారు.

గుంతలు పడ్డ రోడ్డులు తప్పని వాహనదారుల పాట్లు

పాకాల, నవంబర్ 25, ప్రభాతవార్త : పాకాల మండలం దామలచెరువు ఊరు మధ్యలో మెయిన్ రోడ్డు వంతెనపై కొంత కాలంగా భారీ గోతులు ఏర్పడడంతో ఈ మార్గం గుండా ప్రయాణించే వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం ముందు మెయిన్ రోడ్డు అడ్డంగా పెద్దగాడి తవ్వి నిర్లక్ష్యంగా ఆలా వదిలేశారు. అలాగే మొగరాల కు వెళ్లే దారిలో రైల్వే స్టేషన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రోడ్డు మార్గాలు, స్థానిక రైల్వే అండర్ పాస్ గోడలపై పిచ్చి మొక్కలు పెరిగి రోడ్డుకు ఇరువైపులా పెద్ద ఎత్తున బుడద మట్టి చేరి ఉండటం బ్రిడ్జ్ సరైన మెయింటెనెన్స్ లేక రాత్రి వేళల్లో ఇటుగా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతా అధికారులను స్పందించి పరిస్థితిని చక్కదిద్దవలసినదిగా స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

భక్తులకు ఇబ్బంది లేకుండా వ్యాపారాలు చేసుకోవాలి

-అదనపు ఈఓ చౌదరి